# SPORTS

## చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్.. ప్రపంచ క్రికెట్‌లో తొలి జట్టుగా



వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను ఇంగ్లండ్ విజయంతో ఆరంభించింది. గురువారం ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి వన్డేలో 238 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను ఇంగ్లండ్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 400 పరుగులు చేసింది. బెన్ డకెట్(60), జోరూట్(57), హ్యారీ బ్రూక్(58), జాకోబ్ బెతెల్(82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. జేమీ స్మిత్(37), విల్ జాక్స్(39) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. విండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్ నాలుగు వికెట్లు సాధించగా.. అల్జారీ జోసెఫ్, జస్టిన్ గ్రీవ్స్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్య చేధనలో కరేబియన్ జట్టు కేవలం 162 పరుగులకే కుప్పకూలింది.

చరిత్ర సృష్టించిన ఇంగ్లండ్..

ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ఓ అరుదైన రికార్డును తమ పేరిట లిఖించుకుంది. ఒక్క ప్లేయర్ కూడా సెంచరీ చేయకుండా వన్డేల్లో అత్యధిక స్కోరును నమోదు చేసిన తొలి జట్టుగా ఇంగ్లండ్ రికార్డులకెక్కింది. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఏ ఒక్క బ్యాటర్ సెంచరీ చేయనప్పటికి.. టీమ్ స్కోర్ మాత్రం 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. ఇప్పటివరకు ఈ రికార్డు దక్షిణాఫ్రికా పేరిట ఉండేది.

2007లో పాకిస్తాన్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఏ ఒక్క ప్లేయర్ కూడా సెంచరీ చేయకుండా సౌతాఫ్రికా 392 పరుగులు చేసింది. తాజా మ్యాచ్‌తో సఫారీల ఆల్‌టైమ్ రికార్డును ఇంగ్లీష్ జట్టు బ్రేక్ చేసింది. అదేవిధంగా వన్డే క్రికెట్ చరిత్రలోనే ఒకే ఇన్నింగ్స్‌లో ఏడుగురు బ్యాటర్లు 30 ప్లస్ రన్స్ చేయడం కూడా ఇదే తొలిసారి.

## చరిత్ర సృష్టించిన ఆర్సీబీ.. తొలి జట్టుగా రికార్డు

తొలి ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అడుగు దూరంలో నిలిచింది. ఐపీఎల్-2025లో ఫైనల్ బెర్త్‌ను ఆర్సీబీ ఖారారు చేసుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తు చేసిన ఆర్సీబీ.. నాలుగోసారి ఈ క్యాష్‌రిచ్ లీగ్ ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ మ్యాచ్‌లో బౌలింగ్, బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్.. ఆర్సీబీ బౌలర్లు చెలరేగడంతో కేవలం 14.1 ఓవర్లలో 101 పరుగులకే కుప్పకూలింది. పంజాబ్ ఇన్నింగ్స్‌లో మార్కస్ స్టోయినిస్ (17 బంతుల్లో 26 పరుగులుబీ 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలవగా..

మిగితా ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. అనంతరం 102 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి చేధించింది. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన బెంగళూరు టీమ్ పలు అరుదైన రికార్డులను తమ ఖాతాలో వేసుకుంది.

**ఆర్సీబీ సాధించిన రికార్డులు ఇవే..**

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ చరిత్రలో ప్రత్యర్ధిని 15 ఓవర్ల లోపే ఆలౌట్ చేసిన తొలి జట్టుగా ఆర్సీబీ రికార్డులెక్కింది. ఇప్పటి వరకు ఏ జట్టు కూడా ఈ ఫీట్ సాధించలేదు.

అదే విధంగా ఐపీఎల్ ప్లే ఆఫ్ మ్యాచ్(20 ఓవర్ల ఫుల్ గేమ్)లో బంతుల పరంగా అతిపెద్ద విజయాన్ని సాధించిన జట్టుగా బెంగళూరు నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఆర్సీబీ 60 బంతులు మిగిలూండగానే ముగించింది. ఇంతకు ముందు ఈ రికార్డు కోల్‌కతా నైట్‌రైడర్స్ పేరిట ఉండేది. ఐపీఎల్-2024 ఫైనల్లో ఎస్ఆర్‌హెచ్‌పై 57 బంతులు మిగిలూండగానే కేకేఆర్ విజయం సాధించింది. తాజా మ్యాచ్‌తో కేకేఆర్ నైట్‌రైడర్స్ రికార్డును ఆర్సీబీ బ్రేక్ చేసింది.

అయితే 2017 సీజన్‌లో ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై కేకేఆర్ కేవలం 5.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. కానీ ఆ మ్యాచ్‌ను వర్షం కారణంగా ఆరు ఓవర్లకు కుదించారు.



## జ్యోతి 'పసిడి' పరుగు

### 100 మీ. హర్డిల్స్ స్వర్ణం నిలబెట్టుకున్న ఏపీ అథ్లెట్
### స్టీపుల్‌చేజ్‌లో అవినాశ్‌కు స్వర్ణం
### 4X400 మీ. రిలేలో మహిళలకు బంగారం
### పురుషుల జట్టుకు రజతం
### ఆసియా అథ్లెటిక్స్‌లో భారత్ పతకాల పంట




గుమి (దక్షిణ కొరియా): భారత క్రీడాకారులు ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండిస్తున్నారు. రెండో రోజు అర డజను (6) పతకాలు సాధించిన భారత బృందం మూడో రోజు కూడా మరో ఆరు పతకాలను గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌లో పసిడి పతకాన్ని నిలబెట్టుకుంది. పురుషుల 3000 మీ. స్టీపుల్‌చేజ్‌లో అవినాశ్ సబ్లే విజేతగా నిలువగా, 4x400 మీటర్ల రిలే ఈవెంట్‌లో భారత మహిళల బృందం స్వర్ణం సాధిస్తే... పురుషుల జట్టేమో రజతంతో సరిపెట్టుకుంది. మహిళల లాంగ్‌జంప్‌లో ఆన్సీ సోజన్ రజతం, శైలీ సింగ్ కాంస్య పతకాలు సాధించారు. ఓవరాల్‌గా ఈ మూడు రోజుల్లోనే భారత్ మొత్తం 14 పతకాలతో సత్తా చాటుకుంది. తొలి రోజు రెండు పతకాలు నెగ్గిన భారత బృందం ఈ చాంపియన్‌షిప్‌లో బుధవారం పోటీలు ముగిసే సరికి పతకాల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.

తెలుగు తేజం కొత్త రికార్డు

రెండేళ్ల క్రితం బ్యాంకాక్ (థాయ్‌లాండ్)లో జరిగిన ఆసియా చాంపియన్‌షిప్‌లో జ్యోతి యర్రాజీ బంగారు పతకాన్ని సాధించింది. తాజాగా ఇప్పుడు సరికొత్త రికార్డుతో తెలుగుతేజం స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. గురువారం జరిగిన మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటీని 12.96 సెకన్లలో పూర్తిచేసిన ఏపీ అథ్లెట్ విజేతగా నిలిచింది. ఈ క్రమంలో ఆమె 1998లో కజకిస్తాన్ అథ్లెట్ ఓల్గా షిషిజినా (13.04 సె.) రికార్డును అధిగమించింది. ఈ టైమింగ్‌నే 2011లో చైనా క్రీడాకారిణి సున్ యావె (13.04 సె.) నమోదు చేసింది. 2023%-%బ్యాంకాక్ ఈవెంట్‌లో జ్యోతి (13.09 సె.) బంగారు పతకాన్ని గెలిచింది. తద్వారా ఆసియా చాంపియన్‌షిప్ చరిత్రలో హర్డిల్స్‌లో స్వర్ణాలు నిలబెట్టుకున్న అరుదైన ఐదుగురు అథ్లెట్ల క్లబ్‌లో చేరింది. ఎమి అకిమొతొ (జపాన్‌బీ 1979, 1981, 1983), జాంగ్ యు (చైనాబీ 1991, 1993), సు యిన్‌పింగ్ (చైనాబీ 2003, 2005), సున్ యావె (చైనాబీ 2009, 2011)ల సరసన ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ జ్యోతి నిలిచింది.

36 ఏళ్ల తర్వాత బంగారం

భారత అథ్లెట్ అవినాశ్ సాబ్లే ఈ సీజన్ అత్యుత్తమ ప్రదర్శనతో భారత్‌కు 36 ఏళ్ల తర్వాత స్టీపుల్‌చేజ్‌లో పసిడి పతకాన్ని తెచ్చిపెట్టాడు. పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్ పోటీని 8:20.92 సెకన్ల టైమింగ్‌తో అగ్ర స్థానంలో నిలిచాడు. గత ఏడాది భారత ఆటగాడు 8:09.91 సెకన్లతో జాతీయ రికార్డును నెలకొల్పాడు. చివరిసారిగా భారత్ ఈ క్రీడాంశంలో 1989లో బంగారు పతకం గెలిచింది. దినరామ్ విజేతగా నిలువగా, తొలిసారిగా పసడి నెగ్గిన ఘనత హర్బల్ సింగ్ (1975లో)కు దక్కింది. మహిళల 10వేల మీటర్ల పరుగులో 'పోడియం'కు దూరమైన సంజీవని జాదవ్ (33:08.17 సె.), సీమా (33:08.23 సె.) వరుసగా ఐదు, ఆరో స్థానాల్లో నిలిచారు.

రిలేలో పతకాల జోరు

మూడో రోజు పోటీల్లో రిలే బృందాలు సత్తా చాటుకున్నాయి. మహిళల 4x400 మీటర్ల రిలే ఈవెంట్‌లో ఆంధ్రప్రదేశ్ అథ్లెట్ కుంజా రజిత సహా జిస్నా మాథ్యూ, రూపల్ చౌదరి, శుభా వెంకటేశన్‌లతో కూడిన బృందం బంగారు పతకం సాధించింది. పోటీని అందరికంటే ముందుగా భారత జట్టు 3 నిమిషాల 34.18 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచింది. పురుషుల 4x400 మీటర్ల రిలే ఈవెంట్‌లో తృటిలో స్వర్ణావకాశం చేజారడంతో రజతం దక్కింది. జయ్ కుమార్, ధర్మ్‌వీర్ చౌదరి, మనూ తెక్కినలిల్, విశాల్‌లతో కూడిన భారత బృందం 3 నిమిషాల 03.67 సెకన్లలో పూర్తి చేసి రెండో స్థానంలో నిలిచింది. కేవలం 0.15 సెకన్ల తేడాతో ఖతర్ జట్టు (3 ని.03.52 సె) బంగారు పతకం సాధించింది. మహిళల లాంగ్‌జంప్ ఈవెంట్‌లో ఆన్సీ సోజన్ రజతం గెలుపొందగా, షైలీ సింగ్ కాంస్య పతకం నెగ్గింది. ఆన్సీ 6.33 మీటర్లు దూకి రెండో స్థానం సాధించగా, షైలీ సింగ్ 6.30 మీటర్లతో ఆమె వెనక నిలిచింది. ఈ ఈవెంట్‌లో ఇరాన్ అథ్లెట్ మొబిని అరని (6.40 మీ.) స్వర్ణం గెలుచుకుంది.

## ప్లాన్ బీతో ఇంగ్లండ్ ఫ్లైట్ ఎక్కనున్న గంభీర్.. శుభ్‌మన్ గిల్ ప్లేస్‌లో కెప్టెన్‌గా మరో ప్లేయర్?



: ఇంగ్లాండ్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు శుభ్‌మాన్ గిల్‌ను కెప్టెన్‌గా నియమించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ 5 మ్యాచ్‌ల సిరీస్ దాదాపు ఒకటిన్నర నెలల పాటు కొనసాగుతుంది. ఈ కాలంలో, ఆటగాళ్ళు గాయపడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ గాయపడితే, అతని స్థానంలో ఎవరు కెప్టెన్ పాత్ర పోషిస్తారు? ఈ క్రమంలో చీఫ్ సెలెక్టర్ టీ20లో భారతదేశానికి నాయకత్వం వహించిన ఆటగాడిని తదుపరి కెప్టెన్‌ను చేయనున్నట్లు హింట్ ఇచ్చేశాడు. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

శుభ్‌మాన్ గిల్ గాయపడితే కెప్టెన్సీ ఎవరికి దక్కుతుంది?

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగే 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ (%×చీణ జం జుచీ+%) జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లీలో జరుగుతుంది. ఇందుకోసం టీం ఇండియాను ప్రకటించిన సంగతి తెలిసిందే. శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా జట్టుకు నాయకత్వం వహిస్తాడు. కానీ, దానికి ముందు, భారత ఆటగాళ్ళు ఎటువంటి గాయాల బారిన పడకుండా జాగ్రత్త వహించాల్సి ఉంటుంది. ఎందుకంటే, విదేశీ పర్యటనలలో, చాలా మంది సీనియర్ ఆటగాళ్ళు ప్రాక్టీస్ సమయంలో గాయపడటం చూస్తుంటాం. ఇంగ్లండ్‌లో బౌన్స్ ఎక్కువ ఉంటుంది. దీంతో భారత బ్యాట్స్‌మెన్స్ ఆ పరిస్థితుల్లో సెట్ అయ్యేందుకు ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా ఒకరు గాయానికి గురయితే, భారత జట్టు ఇబ్బందుల్లో పడుతుంది. 5 మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్‌లో శుభ్‌మాన్ గిల్ గాయపడితే లేదా కెప్టెన్‌గా వ్యవహరించకపోతే, రెండవ కెప్టెన్ ఎవరు? అనే ప్రశ్న మొదలైంది.

రిషబ్ పంత్‌పైనే గౌతమ్ గంభీర్ చూపు..

గాయం కారణంగా శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు దూరమైతే, టీం ఇండియా ప్రధాన కోచ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్‌ను కెప్టెన్‌గా నియమించవచ్చు. ఈ పర్యటనకు పంత్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఏదైనా కారణం చేత గిల్ మైదానం విడిచిపెడితే, రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరించడం చూడొచ్చు. రిషబ్ పంత్‌కు కెప్టెన్సీలో పూర్తి అనుభవం ఉంది. ఐపీఎల్‌లో ఢిల్లీ, లక్నో జట్లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. మరోవైపు, అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లలో కెప్టెన్సీ గురించి మాట్లాడితే, జూన్ 2022లో ఢిల్లీలో దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టీ20 ఫార్మాట్‌లో రిషబ్ పంత్ భారత జట్టుకు నాయకత్వం వహించాడు.

**టీం ఇండియా స్క్వాడ్..**

టీమ్ ఇండియా జట్టు: శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్ మరియు వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధృవ్ జురెల్ (వికెట్‌కీపర్, షర్కింగ్‌టన్‌కీపర్, షర్కింగ్‌టన్‌కీపర్, జడ్‌స్పిట్‌కీపర్), బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

5 టెస్టులు ఎప్పుడు, ఎక్కడ ఆడతారు?

మొదటి టెస్ట్: జూన్ 20 నుంచి - హెడింగ్లీ, లీడ్స్ - మధ్యాహ్నం 3:30 IST

రెండవ టెస్ట్: జూన్ 28 నుంచి- లార్డ్స్, లండన్ - మధ్యాహ్నం వ 3:30 IST

మూడో టెస్ట్: జూలై 6 నుంచి - ట్రెంట్ బ్రిడ్జ్, నాటింగ్‌హామ్ - మధ్యాహ్నం 3:30 IST

4వ టెస్ట్: జూలై 18 నుంచి - ది ఓవల్, లండన్ - మధ్యాహ్నం 3:30 IST

5వ టెస్ట్: జూలై 31 నుంచి - మాంచెస్టర్ %- 3:30 IST

## ఫైనల్ పోరులో ఓటమెరుగని పోటుగాడు.. బరిలోకి దిగితే ట్రోఫీ దక్కాల్సిందే.. కోహ్లీ 18 ఏళ్ల కల తీరినట్లే?

: క్రికెట్ ప్రపంచంలో 'ఫైనల్స్‌లో అజేయుడు' అనే ట్యాగ్‌లైన్ అరుదుగా వినిపిస్తుంది. అయితే, ఆస్ట్రేలియా పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కెరీర్‌ను పరిశీలిస్తే, అతను కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లలో అద్భుతమైన ప్రదర్శనలు చేస్తూ, తన జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఈ నేపథ్యంలో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తన మొట్టమొదటి %ఖూా% టైటిల్ గెలుచుకోవాలనే ఆశలను సజీవంగా ఉంచుకుంటూ, %ఖూా% 2025 ఫైనల్ చేరిన నేపథ్యంలో, హేజిల్‌వుడ్ పాత్రపై అంచనాలు భారీగా పెరిగాయి. విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో సాధించని ఏకైక ఐపీఎల్ టైటిల్‌ను ఈసారి గెలుచుకోవాలని తహతహలాడుతున్నాడు. మరి, హేజిల్‌వుడ్ అజేయమైన రికార్డు %=జదీ%కి ఈసారి విజయం చేకూరుస్తుందా?

హేజిల్‌వుడ్ ఫైనల్స్ రికార్డ్స్ అద్భుతం..

జోష్ హేజిల్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌లో, వివిధ ఫ్రాంఛైజీ లీగ్‌లలో ఆడిన ఫైనల్స్‌లో అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచాడు. కీలక మ్యాచ్‌లలో ఒత్తిడిని తట్టుకుని వికెట్లు తీయడంలో, పరుగులు నియంత్రించడంలో హేజిల్‌వుడ్ దిట్ట. అతని అనుభవం, కీలక సమయాల్లో వికెట్లు తీయగల సామర్థ్యం, బ్యాట్స్‌మెన్‌లను కట్టడి చేయగల నైపుణ్యం అతన్ని 'బిగ్ మ్యాచ్ ప్లేయర్'గా నిలబెట్టాయి. ప్రస్తుత IPL 2025 సీజన్‌లో కూడా అతను భుజం గాయం నుంచి కోలుకుని తిరిగి జట్టులోకి వచ్చి, పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫైయర్ 1లో 3 కీలక వికెట్లు తీసి RCB ఫైనల్‌కు చేరుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. కేవలం 11 మ్యాచ్‌లలో 21 వికెట్లు తీసి పర్పుల్ క్యాప్ రేసులో ముందున్నాడు. ఇది అతని ఫామ్‌కు నిదర్శనం. ఈ అద్భుతమైన ప్రదర్శనతో, హాజెల్‌వుడ్ తన పేరు మీద ఒక పెద్ద రికార్డును సృష్టించాడు. ప్లేఆఫ్స్‌లో ఆర్‌సీబీ తరపున రెండుసార్లు మూడు వికెట్లు తీసిన తొలి విదేశీ బౌలర్‌గా నిలిచాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో హాజిల్‌వుడ్ 15.80 సగటుతో 21 వికెట్లు పడగొట్టాడు.

విరాట్ కోహ్లీ కల..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు IPL చరిత్రలో అత్యంత అభిమానులను కలిగిన జట్లలో ఒకటి. అయితే, 18 సంవత్సరాలుగా ఆ జట్టుకు కప్ కల నెరవేరలేదు. 2009, 2011, 2016లలో ఫైనల్‌కు చేరినా, టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి, రాజత్ పాటిదార్ కెప్టెన్సీలో, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ వంటి ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనలతో RCB ఫైనల్‌కు చేరుకుంది. విరాట్ కోహ్లీ తన కెరీర్‌లో ప్రతి రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఐపీఎల్ టైటిల్ మాత్రం ఇప్పటికీ అతని చేతికి చిక్కలేదు. ఈసారి ఆరెంజ్ క్యాప్ రేసులో కూడా ముందున్న కోహ్లీ, తన జీవితకాల కలను నెరవేర్చుకోవాలని బలంగా కోరుకుంటున్నాడు.

RCB లక్కీ చార్మ్ అవుతాడా?

ఈసారి ఈ అదృష్టం RCB కి అనుకూలంగా ఉంది. నిజానికి, ఈ జట్టు పేస్ అటాక్ నాయకుడు, ఆస్ట్రేలియా లెజెండ్ జోష్ హేజిల్‌వుడ్ ఇప్పటివరకు ఫైనల్ మ్యాచ్‌లో ఓడిపోలేదు. అతను ఆడిన జట్టు టైటిల్ గెలుచుకుంది. అతను తొలిసారిగా 2012లో సిడ్నీ సిక్సర్స్‌తో ఛాంపియన్స్ లీగ్ zw20 ఫైనల్ ఆడాడు. ఇందులో సిడ్నీ జట్టు గెలిచింది. ఆ తర్వాత 2015లో, అతను ఆస్ట్రేలియా తరపున ODI ప్రపంచ కప్ ఫైనల్ ఆడాడు, తన జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఆ తర్వాత, 2020లో సిడ్నీ సిక్సర్స్‌ను ఫైనల్‌లో గెలిపించాడు. ఇక IPL 2021లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడాడు. ఆ సంవత్సరం చెన్నై ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే, 2021 టీ20 ప్రపంచ కప్, 2023 వన్డే ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియా తరపున 6 ఫైనల్స్ ఆడాడు. అతను వాటన్నింటినీ గెలుచుకున్నాడు. ఈ క్రమంలో జోష్ హేజిల్‌వుడ్ రికార్డు చూసి, RCB అభిమానులు కూడా ఇప్పుడు విజయం కోసం ఆశిస్తున్నారు.

హేజిల్‌వుడ్, కోహ్లీ - విజయం వైపు అడుగులు?

జోష్ హేజిల్‌వుడ్ రాక RCB బౌలింగ్ విభాగానికి బలాన్ని చేకూర్చింది. పవర్ ప్లే, డెత్ ఓవర్లలో అతని నియంత్రణ, వికెట్లు తీయగల సామర్థ్యం జట్టుకు ఎంతో ఉపకరిస్తాయి. విరాట్ కోహ్లీ నాయకత్వం వహించకపోయినా, అతని ఉద్వేగం, ఆట పట్ల అంకితభావం జట్టుకు గొప్ప ప్రేరణ. అతని బ్యాటింగ్ ఫామ్, కీలక మ్యాచ్‌లలో రాణించగల సామర్థ్యం RCB కి అండగా నిలుస్తాయి. ఈసారి RCB జట్టు గతంలో ఎన్నడూ లేనంత సమతుల్యంగా కనిపిస్తోంది. బౌలింగ్‌లో హేజిల్‌వుడ్, సుయాష్ శర్మ, యశ్ దయాల్ వంటివారు కీలక పాత్ర పోషిస్తుండగా, బ్యాటింగ్‌లో ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. ఈ సమతుల్యతే RCB కి బలంగా మారింది. మరి, ఫైనల్స్‌లో అజేయమైన రికార్డు కలిగిన జోష్ హేజిల్‌వుడ్, IPL టైటిల్ కల నెరవేర్చుకోవాలని ఆరాటపడుతున్న విరాట్ కోహ్లీకి అండగా నిలిచి, RCB ని IPL 2025 ఛాంపియన్‌గా నిలబెడతాడా లేదా అనేది జూన్ 3న జరిగే ఫైనల్ మ్యాచ్‌లో తేలుతుంది. RCB అభిమానులు ఈసారి తమ జట్టు టైటిల్ గెలుస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు.



